ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్
కామారెడ్డి






-ఇదేనా రైతు ప్రభుత్వం
-నాకు సీజన్లో కలిపి ఒక్కసారి వేసిన వైనం
-విత్తులకు తెచ్చి పెట్టుబడులు పెట్టి
-యాసంగి సీజన్ దాటినా అందని ఎట్టుబడి సాయం
-అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలు
-ప్రభుత్వంపై మండిపడుతున్న రైతులు
-రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలంటున్న రైతులు



# రైతుకు భరోసా ఏది..?

సదాశివనగర్ ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)

యాసంగి సాగు సీజన్ దాటుతున్నప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పెట్టుబడి సాయం ఇంకా రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం పట్ల అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన నాలుగు సీజన్లో వేయాల్సిన రైతుల పెట్టుబడి సాయం రైతు భరోసా ఒక్కసారి వేసి చేతులు దులుపుకుంది. ఇప్పుడు రైతులు గత ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారు. పొలం దున్నడం, విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీల ఖర్చులు పెరిగిపోయిన ఈ సమయంలో ప్రభుత్వ సాయం అందకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేయాల్సిన

# భగ్గుమంటున్న చికెన్ ధరలు

-మాన్యులకు అందని చికెన్ - బిడిచ్పల్లి లో మాత్రం చౌక



# మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



# మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి

కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల కింగ్స్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహరచన సదస్సు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే 49 వార్డుల అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు.?ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.?అభివృద్ధియే కాంగ్రెస్ నినాదంమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మంత్రంతోనే ప్రజల ముందుకు వెళ్తుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు నుండి ప్రజల్లో కనపడని ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి కరప్షన్ గురించి మాట్లాడుతున్నారు.

దయచేసి మీరు ముందు రైతుల రక్తము చెమటతో రూపాయి రూపాయి కూడా వేసి తమ పిల్లల చదువు కోసం భూములు కొంటే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భూములు అరోరా కాలేజీకి ధారా దత్తం చేసింది ఎవరు అది చెప్పండి.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే అమ్ముకుంది ఎవరు ఇవి కరప్షన్ లుకాదా ప్రజలకు దీనిపై సమాధానం చెప్పాలి.మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజల ముందుకు వస్తున్నారు.గత ప్రభుత్వాల హయాంలో కామారెడ్డి పట్టణం ఎదుర్కొన్న నిర్లక్ష్యానికి స్వస్తి పలికి, రాబోయే కాలంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలతో పట్టణ రూపురేఖలు మారుస్తాం అని హామీ ఇస్తున్న అన్నారు.వార్డుల వారీగా అభ్యర్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన ?ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి,?స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు తెలియజేయాలి కోరారు. ?క్రమశిక్షణతో, ఐక్యమత్యంతో పనిచేసి 49 వార్డుల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.కామారెడ్డి పట్టణానికి అభివృద్ధికి సంబంధించి బ్లూ ప్రింట్ రూపంలో మేనిఫెస్టోలో విడుదల చేస్తున్నాం.అంతర్గత రహదారుల విస్తరణ, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ.?నీటి సరఫరా: ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించడం.?ఆరోగ్యం ఔ విద్య: ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ మరియు ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ మోడల్ స్కూల్స్'గా తీర్చిదిద్దడం.

? ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ) వంటి పథకాలను అర్హులందరికీ అందిస్తున్నాం.గత పదేళ్లలో పట్టణాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని విమర్శించారు.ంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు డిపిసిసి జనరల్ సెక్రటరీలు ఇంద్రకరణ్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పట్టణంలోని 49 వార్డులలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు

# భగ్గుమంటున్న చికెన్ ధరలు

ఇందల్వాయి. ఫిబ్రవరి. 4 ( ప్రజా జ్యోతి న్యూస్)

ఇందల్వాయి మండల కేంద్రంలో చికెన్ వ్యాపారులు సిండికేట్ గా మారి సామాన్య ప్రజలకు అందనంత ఎత్తుకు చికెన్ ధరలను పెంచి విక్రయిస్తున్నారని మండలానికి చెందిన మాంసం విక్రయదారులు ఆరోపిస్తున్నారు, అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు కానీ సంబంధిత అధికారులు కానీ చోద్యం చూస్తూ మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని మండలానికి చెందిన పలువురు సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో గల చికెన్ దుకాణాలలో కిలో చికెన్ 320 రూపాయలకు విక్రయించడం గమనార్హం, అదే డిచ్పల్లి మండల కేంద్రంలో కిలో చికెన్ కేవలం రెండు వందల ఇరవై రూపాయలకు విక్రయాలు జరపడం గమనార్హం , డిచ్పల్లి లో చికెన్ మాంసం విగ్రహాలు 220 రూపాయలకు వ్యాపారులు విక్రయిస్తుంటే ఇందల్వాయిలో మాత్రం చికెన్ ధరలు కొండెక్కుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు, చికెన్ వ్యాపారుల సిండికేట్కు గల్లీ లీడర్లు మద్దతు పలుకుతున్నారని పలువురు మండలానికి చెందిన సామాన్య ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు,అయినప్పటికీ ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు కలిగిస్తున్న చికెన్ వ్యాపారుల సిండికేట్ కు ప్రభుత్వ అధికారులు సొమ్ము కాస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి, అధిక ధరలకు మాంసం విక్రయాలు కొనసాగిస్తే కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ అమలు చేసే అధికారులు లేకపోవడంతో సిండికేట్ వ్యాపారులు మూడు పూలు ఆరు కాయలుగా వాళ్ల వ్యాపారం వెదజల్లుతుంది అని మండలానికి చెందిన కొందరు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే జిల్లా అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అధిక ధరలకు మాంసం విక్రయాలు చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలని ఇందల్వాయి మండలానికి చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

# రసవత్తరంగా త్రిముఖ రాజకీయం

- కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపిల మధ్య రసవత్తర పోరు
-బస్తీమే సవాల్.. గల్లీ లీడర్లు
- మొదలైన ఓట్ల దందాలు

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మున్సిపాలిటీలో జరగనున్న కౌన్సిలర్ ఎన్నికలు త్రిముఖ రాజకీయ కోణంలో రసవత్తరంగా మారాయి. 49 వార్డుల్లో ఎవరి పద్ధతుల్లో వారు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. పోటాపోటీగా ప్రచారం సాగుతోంది. ఎవరి పంథాలో వారు హామీల జల్లు కురిపిస్తూ ప్రచారంలో జోరు అందుకున్నారు.



# రైతుకు భరోసా ఏది..?



పరిస్థితి నెలకొంది.

సాగు ప్రారంభానికి ముందే రైతు భరోసా సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, వాస్తవంలో మాత్రం యాసంగి సీజన్ సగం దాటిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి సాయం రాకపోవడంతో చాలా మంది రైతులు బంగారం తాకట్టు పెట్టడం, ప్రైవేటు ఫైనాన్స్‌ల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకోవడం వంటి దుర్భర పరిస్థితుల్లో సాగు కొనసాగిస్తున్నారు.

ఇప్పటికే పంటలు కీలక దశకు చేరుకున్నాయని, ఈ సమయంలో ఎరువులు, మందులకు భారీగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయం ఆలస్యం కావడంతో పంటను ఎలా కాపాడుకోవాలి అన్న ఆందోళనలో అన్నదాతలు ఉన్నారు. ఒకవైపు వాతావరణ మార్పులు, మరోవైపు పెట్టుబడి భారంతో రైతుల జీవితం కష్టతరంగా మారిందని వారు వాపోతున్నారు.

రైతు భరోసా పథకంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, వెంటనే అర్హులైన రైతులందరి ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, ఇదేనా రైతు ప్రభుత్వం అని ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రైతులు ఆందోళన కార్యక్రమాలకు దిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన 10 మంది గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల బృందం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :**

కల్వకుర్తి పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలను ఫిబ్రవరి 2 నుండి మూడు రోజుల పాటు గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్లు సందర్శించారు. మొదటి రోజు ఉదయం 7.00 లకు ప్రిన్సిపాల్ పి.స్వరూప వారికి స్వాగతం పలికారు.తదుపరి పాఠశాల ప్రాంగణంలో లోతుగా నిమగ్నమై, అన్ని తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంభాషించి, అంతర్దృష్టితో కూడిన సెషన్‌లను నిర్వహించారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, ఉన్నత స్థాయి కెరీర్‌ల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. సాయంత్రం ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో స్ఫూర్తి పెంపొందించడానికి అధికారులు అన్ని తరగతులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల 2 రాత్రులు ఇక్కడే బస చేసి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను, పాఠశాల, కళాశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ, పి.డి.నిర్మల,పిఈటీ పి.అనిత,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదపు అంచున పాఠశాల

- ప్రభుత్వ పాఠశాలలో మూడు విద్యుత్ స్తంభాలు
- విద్యుత్ వైర్లు తెగితే విద్యార్థుల పరిస్థితి ఏంటి
- ఏ ఈ కి వినతిపత్రం సమర్పించిన సర్పంచ్, ఉప సర్పంచ్



**కామారెడ్డి (ఆర్ సి)బిక్కనూరు, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం కంచర్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదకరంగా మూడు విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, ఇదివరకే "ప్రజా జ్యోతి" పత్రికలో ప్రచురితం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు వాటిని తొలగించకపోవడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గొల్ల అరుణ స్వామి యాదవ్,ఉపసర్పంచ్ ఆశ రమేష్ మండల సౌత్ ఏఈ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందులో ముఖ్యంగా పాఠశాలలో ఉన్న మూడు విద్యుత్ స్తంభాలను గురించి ప్రస్తావిస్తూ, వాటిని వెంటనే తొలగించాలని అందులో పేర్కొన్నారు. ఈ విషయమై ఏ ఈ సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపాడు. ఈ కార్యక్రమంలో గొల్ల మహేందర్ యాదవ్, వార్డు మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరం





**రామారెడ్డి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం మరియు పశుసంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. మండల పశు వైద్యాధికారి డా. రాంచందర్, పాల్వంచ మండల పశువైద్యాధికారి డా.హేమశ్రీ లు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రాంచందర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ వల్ల మేలు జాతి దూడలు పుడతాయని ప్రస్తుతం కచ్చితంగా ఆడదుడా పుట్టే విధంగా అభివృద్ధి పరిచిన వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాడి రైతులు తమ పశువులు సకాలంలో చూడి కట్టేలా చూసుకోవాలని, అధిక పాల దిగుబడికి లవణ మిశ్రమము, కాల్షియం టానిక్ లాంటివి వాడాలని సూచించారు. పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈరోజు నిర్వహించిన శిబిరంలో 12 సాధారణ చికిత్సలు, 45 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 3 కృత్రిమ గర్భధారణలు నిర్వహించినట్లు మరియు 15 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు మండల పశు వైద్యాధికారి డా. రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నారాయణ,రమేష్, సిబ్బంది ఆంజనేయులు, బాలమణి, స్వామి, స్థానిక గోపాలమిత్ర దశరథ్, గోపాలమిత్ర పర్యవేక్షకుడు కృష్ణ, గ్రామానికి చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలే ఆరోగ్య విద్యాలయాలు







**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి**
గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యను ఒకే వేదికపై అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కోటాల్‌పల్లి, లింగాయపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాలు స్పష్టంగా చాటిచెప్పాయి. ప్రీ--స్కూల్ పిల్లల కోసం కోటాల్‌పల్లి అంగన్వాడీ సెంటర్‌లో వినూత్నంగా ప్రకృతి సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మరియు బయట పెంచిన ఆకుకూరలు, కూరగాయల మొక్కలను చిన్నారులకు చూపించి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను సులభమైన భాషలో వివరించారు. చిన్నప్పటి నుంచే ప్రకృతి, పచ్చదనం, పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అంగన్వాడీ సిబ్బంది తెలిపారు. పిల్లలు ఆసక్తిగా మొక్కలను పరిశీలిస్తూ, ప్రశ్నలు అడగడం అందరినీ ఆకట్టుకుంది.

కార్యక్రమం అనంతరం ప్రీ--స్కూల్ పిల్లల ఎత్తు, బరువులు కొలిచి వారి ఆరోగ్య స్థితిగతులను నమోదు చేశారు. పిల్లల బరువు, ఎత్తు నార్మల్‌గా ఉన్నప్పటికీ, తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంటి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, పిల్లల ఎదుగుదలను నిరంతరం గమనించాలని అవగాహన కల్పించారు. లింగాయపల్లి గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాల్లో . ఈ చర్య వల్ల చిన్నారుల్లో పోషక లోపాలు తగ్గి, ఆరోగ్య స్థితి మెరుగుపడుతోందని సిబ్బంది పేర్కొన్నారు. ప్రభుత్వ పోషణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అంగన్వాడీ కేంద్రాలు ముందుండటం అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

ఈ రెండు గ్రామాల అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ పద్మజ తనిఖీ చేసి, నిర్వహణ తీరు, పిల్లల నమోదు వివరాలు, పోషకాహార పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు చేపడుతున్న పిల్లల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

కోటాల్‌పల్లి, లింగాయపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్ కనకలక్ష్మి వినోద కీలకంగా వ్యవహరించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, పోషణ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని సూపర్వైజర్ పద్మజతో పాటు గ్రామస్థులు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం భోజనం అందించే కేంద్రాలే కాకుండా, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా, ఆరోగ్య కేంద్రాలుగా మారుతున్నాయని ఈ కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి

# జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు



**కామారెడ్డి (ఆర్ సి)బిక్కనూరు,(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 4**
భిక్కనూరు మండలంలో నిర్వహించిన సీఎం కప్ నియోజకవర్గస్థాయి క్రీడల్లో భిక్కనూరు మండల క్రీడాకారులు విజయం సాధించి, జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కోచ్ భరత్ రాజ్ మాట్లాడుతూ... క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ... జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నాడు.

# జావెలింగ్ త్రోలో జిల్లాకి ఎంపిక





**కామారెడ్డి (ఆర్ సి)బిక్కనూరు, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన పోలు నితీష్ నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం కప్పు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఇదే విధంగా క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయి వరకు ఎదగాలని తల్లిదండ్రులు,గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హామీని నిలబెట్టుకున్న సర్పంచ్

## ఎస్సీ కాలనీలో కల్వర్టు నిర్మాణం

**రాజంపేట, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)**
రాజంపేట మండలంలోని ఆరగొండ గ్రామ ఎస్సీ కాలనీలో శిథిలావస్థకు చేరిన కల్వర్టును గ్రామ సర్పంచ్ విక్రాంత్ రెడ్డి చొరవతో బుధవారం పునర్నిర్మించారు. గత కొద్ది రోజులుగా కల్వర్టు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు, పశువుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యను కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగానే, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గుర్తుచేసుకొని తక్షణమే స్పందించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పదోన్నతులతో పెరగనున్న బాధ్యత..





**-రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించాలి**
**- ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డిలను అభినందించిన జిల్లా ఎస్పీ.**

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 04. (ప్రజాజ్యోతి)**
పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సిహెచ్. శ్రీధర్ మరియు ఏ.శ్రీనివాస్ రెడ్డి లను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భుజాలపై పదోన్నతి పట్టీలను స్వయంగా అలంకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతులు పోలీసు శాఖలో మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన వారు అదే రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

## ఎక్కకుంట తాండకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం



**గాంధారి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని గౌరారం గ్రామ పరిధిలో ఉన్న ఎక్కకుంట తాండ గ్రామస్తుల చిరకాల డిమాండ్ నెరవేరింది. తాండ నుంచి గౌరారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 32 మంది విద్యార్థులు రోజూ సుమారు మూడున్నర కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ తక్షణమే స్పందించి బస్సు సౌకర్యం కల్పించారు. తాండవాసులు తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, గ్రామాలన్నింటికీ రవాణా సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో రోడ్ల సర్వేలు నిర్వహించించి, ఆ వివరాలను సంబంధిత శాఖ మంత్రి, ఆర్టీసీ ఎండీకి అందించారు. ఫలితంగా బాన్సువాడ డిపో నుంచి ఎక్కకుంట తాండకు బుధవారం నుంచే ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభమైంది. ఈ సందర్భంగా తాండవాసులు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మెల్దే లక్ష్మణ్‌తో పాటు తాండ యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, "ప్రజలు అడిగిన వెంటనే స్పందించి పనులు చేస్తున్న ఎమ్మెల్యే మనకు దొరకడం మనందరి అదృష్టం" అంటూ ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కొనియాడారు.

## ధర్మరావుపేటలో డ్రైనేజీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్





**సదాశివనగర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి**
ధర్మరావుపేట గ్రామంలో డ్రైనేజీ అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు డ్రైనేజీ వ్యవస్థ కీలకమని పేర్కొన్న సర్పంచ్, పనులు నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత , సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ ఉమర్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రైనేజీ సమస్యల కారణంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి వార్డులో సమానంగా అభివృద్ధి జరగాలని పాలకవర్గం కృషి చేస్తోందన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయితే పరిశుభ్రమైన వాతావరణంతో పాటు ప్రజారోగ్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పదవ వార్డు సభ్యుడు మొహమ్మద్ గౌస్, ఒకటో వార్డు సభ్యుడు కుమ్మరి బాలరాజు మాట్లాడుతూ, తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కారం చూపుతారన్న నమ్మకం ఉందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్న గ్రామ పాలకవర్గానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొల్ల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవా చేయడం లో బీఆర్ఎస్ యూత్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను నేరుగా సర్పంచ్‌కు తెలియజేశారు. డ్రైనేజీ పనులు పూర్తయితే దుర్వాసన, దోమల బెడద తగ్గి గ్రామం మరింత పరిశుభ్రంగా మారుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం చేపడుతున్న చర్యలను వారు ప్రశంసించారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా గ్రామ నాయకులు మరోసారి స్పష్టం చేశారు

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4**
బీబీపేట మండలం లోని యాడవరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను సర్పంచ్ గొబ్బూరి సుధారాణి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గొబ్బూరి సుధారాణి మాట్లాడుతూ మధ్యాహ్నం పిల్లలకు పెట్టే భోజనం మెనూ ప్రకారం పెట్టాలని లేనియెడల చర్య తీసుకోబడుతుందని మధ్యాహ్న భోజన యాజమాన్యం కు తెలియజేయడం జరిగింది. అనంతరం పిల్లలతో సహా పంక్తి గా కూర్చొని భోజనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సెక్రటరీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 04. (ప్రజాజ్యోతి)**
పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడి, రోల్ కాల్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారు నిర్వహిస్తున్న విధులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆర్థిక నేరాలు, దొంగతనాలపై సమీక్ష నిర్వహించి, నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ మరియు గస్తీ పెంచాలని ఎస్ఐ కి ఆదేశాలు ఇచ్చారు.
అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ వెంట బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి ఉన్నారు.

## గాంధారిలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**గాంధారి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీడీ కామారెడ్డి విభాగ ప్రొసీడింగ్ అధికారి వామన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే ఎస్ఆర్పీ దేవేందర్, అంబుడ్స్‌మన్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఏసీ మధు, ఏపీఓ శృతి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని ఉపాధి హామీ పనుల అమలు, ఖర్చుల వివరాలపై సమీక్ష చేపట్టారు. సామాజిక తనిఖీ ద్వారా పథకం అమలులో పారదర్శకత పెంపొందుతుందని, లోపాలు ఉంటే సరిదిద్దుకునేందుకు ప్రజా వేదిక ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.



# విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతకు బరోడా బ్యాంక్ సందర్శన



సిరికొండ పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల ఉ కళాశాలలో కార్యక్రమం



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)
విద్యార్థుల్లో ఆర్థిక అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉ కళాశాలలో సీఈసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. బుధవారం
పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులు సిరికొండ మండల కేంద్రంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖను సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థపై సమగ్ర అవగాహన కల్పించారు. పొదుపు ఖాతాలు, కరెంట్ అకౌంట్లు, ఫిక్స్డ్ డిపాజిట్లు, రుణాలు, ఏటీఎం వినియోగం, డిజిటల్ లావాదేవీలు, యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి అంశాలను వివరంగా వివరించారు.
అదేవిధంగా డబ్బును ఎలా ఆదా చేయాలి, ఆర్థిక క్రమశిక్షణ ప్రాధాన్యం, భవిష్యత్తులో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవసరమైన చర్యలపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు బ్యాంకింగ్‌కు సంబంధించిన తమ సందేహాలను అడిగి తెలుసుకోవడంతో కార్యక్రమం మరింత ఆసక్తికరంగా మారింది. బ్యాంక్ సిబ్బంది ఓర్పుతో సమాధానాలు ఇస్తూ, ప్రాయోగికంగా బ్యాంక్ కార్యకలాపాలను చూపించి అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక పరిజ్ఞానం పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారు.
ఈ సందర్భంగా వాణిజ్యశాస్త్ర ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని, ఆర్థిక అక్షరాస్యత ప్రతి విద్యార్థికి అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక అవగాహన కలిగిన విద్యార్థులే సమాజాన్ని ముందుకు నడిపిస్తారని, ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు.

# పిస్కిల్ గుట్ట తాండలో ఘనంగా శ్రీ శివాలయం 10వ వార్షికోత్సవం



గాంధారి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పిస్కిల్ గుట్ట తాండలో బుధవారం శ్రీ శివాలయం--జై భవాని జై సేవాలాల్ మహారాజ్ ఆలయంలో 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పిస్కిల్ గుట్ట తాండ సర్పంచ్ బాదవత్ రేనాబాయి--రాములు, మాజీ ఎంపీటీసీ మోతిలాల్ నాయక్ పాల్గొని భక్తులకు ఆలయ ప్రాధాన్యతను వివరించారు. అలాగే బాధవత్ పరుశురాం, చత్రు, దేవజీ, దేవిసింగ్, రత్య, దుండ, భవసింగ్, బలరాం, మోహన్, కిమ్య, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు. పూజారి చందర్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో కార్బరి కొడుకు అజయ్, మహేందర్ సహా తాండవాసులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

# గండి వేట్ రోడ్డుపై డీసీఎం ప్రమాదం



గాంధారి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గండి వేట్ రోడ్డుపై బుధవారం డీసీఎం వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. గాంధారి నుంచి బాన్సవాడ వైపు వెళు న్న డీసీఎం వాహనం గండి వేట్ రోడ్ వద్ద నియంత్రణ కోల్పోయి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగ్లూరు గ్రామానికి చెందిన రాందాస్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రాందాస్‌కు ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి మెరుగైన వైద్యం కోసం బాన్సవాడలోని ఏహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ రమేష్, పైలట్ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ మఠంల సుజాత, శేఖర్

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్.. నాణ్యతపై ఆరా**

ఇందల్వాయి , ఫిబ్రవరి 04, ( ప్రజా జ్యోతి న్యూస్ ):
మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామా)లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ మఠంల సుజాత,శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోజనం తయారీ విధానం, ఆహార పదార్థాల నాణ్యత మరియు వడ్డనలో సమయపాలనను ఆమె స్వయంగా పరిశీలించారు.
నాణ్యత విషయంలో రాజీ పడొద్దు
భోజన తయారీని పర్యవేక్షించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారం రుచిగా ఉండటంతో పాటు అత్యంత నాణ్యతతో కూడి ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పాటించాలని, పిల్లల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వంట మనిషి సిబ్బందిని ఆదేశించారు.
?విద్యార్థుల మధ్య కూర్చుని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు



పోషకాహారం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం ఉంటుంది" అని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు ఆర్. గంగయ్య, టి. గంగమణి, జి. రమ్య, పి. అనురాధ, ఎస్. వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

## రూ. 10 లక్షలతో టాయిలెట్లు, కిచెన్ నిర్మాణం.. స్థల పరిశీలన చేసిన సర్పంచ్

ఇందల్వాయి, ఫిబ్రవరి 04,( ప్రజా జ్యోతి న్యూస్ ):
మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా కీలక అడుగు పడింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామా)లో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన టాయిలెట్లు మరియు కిచెన్ రూమ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మఠంల సుజాత, శేఖర్ బుధవారం స్థల పరిశీలన చేశారు.
విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు
పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు, ముఖ్యంగా విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆధునిక వసతులతో టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే, మధ్యాహ్న భోజనాన్ని మరింత శుచిశుభ్రంగా తయారు చేసేందుకు వీలుగా అత్యాధునిక కిచెన్ షెడ్‌ను నిర్మిస్తున్నామని వివరించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.
?హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు
పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం మరియు గ్రామ పంచాయతీ తీసుకుంటున్న ఈ చొరవ పట్ల హైస్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గంగయ్య హర్షం వ్యక్తం చేశారు. వసతులు మెరుగుపడితే విద్యార్థులకు చదువుకోవడానికి మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎంలతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# సమ్మె సైరన్ మోగించనున్న ఎల్ఐసి

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి ఎల్ఐసి బ్రాంచ్ ఫిబ్రవరి 12 2026 న సమ్మెకు సన్నాహాలు చేస్తుంది. బుధవారం కామారెడ్డి ఎల్ఐసి బ్రాంచ్ ప్రాంగణంలో భోజన సమయంలో ప్రదర్శన నిర్వహించారు. ఇందులో ప్రధాన డిమాండ్లు
- కొత్త కార్మిక కోడ్ కు తీవ్ర వ్యతిరేకం
- ఎల్ఐసి ఆఫ్ ఇండియాలో తక్షణ నియామకాలకు డిమాండ్ చేయడం
- భీమా రంగంలో 100% ఎఫ్డిఐ పెంపును వ్యతిరేకించడం
- ఎల్ఐసి ఉద్యోగులకు జీవో 57 అమలు

పై నిబంధనలన్నీ అమలు చేయాలని ఒక్కరోజు సమ్మె సైరన్ మ్రోగించేందుకు ఎల్ఐసి కామారెడ్డి బ్రాంచ్ సన్నాహాలు చేస్తుంది.



# మున్సిపల్లో బీజేపీ అభ్యర్థులను గేల్పించండి

## ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

**ఆర్మూర్, ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ రాజారాం నగర్ లో అభ్యర్థుల తో కలిసి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు ఆర్మూర్ అభివృద్ధి కావాలి అంటే బీజేపీ జెండా ఎగురాలి అని పట్టణ అభివృద్ధి కోసం200కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత తనది అని ఇక ఓడిపోయిన జీవన్ రెడ్డి మళ్ళీ ఎన్నికల కోసం మాత్రమే వచ్చి అబ్యర్తులను గెలిపించాలని కోరడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటి అని అందులో ఉన్నవారు ముందు జీవన్ రెడ్డి తో ఉన్నారు ఇప్పుడు వినయ్ రెడ్డి తో ఉన్నారు అని కౌన్సిలర్ గా వారు కేవలం స్వార్థం తో పని చేశారు అని ఎమ్మెల్యే గెలిచిన నుండి ఒక్క అవినీతి చేసిన అంబేద్కర్ చౌరస్తా లో తల నరుకుంట అని అన్నారు ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్ అభ్యర్థులు గండ్ల సాగర్,హరిణి, ప్రమీల ,గోపి మరియు సంబడి కుమార్,పెద్దోళ్ల భారత్,ఉదయ్ గౌడ్ ,మందుల బాలు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ ఏసీపీ కార్యాలయాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్.





**బోధన్ ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ బుధవారం బోధన్ ఏసీపీ కార్యాలయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏసీపీ కార్యాలయంలోని రికార్డులు, పెండింగ్‌లో ఉన్న మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను కమిషనర్ పరిశీలించారు. ప్రతి కేసుకు ప్రత్యేకంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బందికి అవసరమైన కనీస వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా స్వీకరించి అన్ని ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫిర్యాదుదారునికి కాపీ అందించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువతలో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.



# సొంత భవనాలు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

### వారం తప్పు సంతగా తలదిస్తున్న ఎంపీడీవో కార్యాలయం

### కొత్త మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా..

### ముగియని భవనాల వేట

ఇందల్వాయి, ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి న్యూస్ ):

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. కానీ, ఇందల్వాయి మండల విషయంలో మాత్రం “పాలన ఉంది కానీ.. ఇల్లు లేదు” అన్నట్లుగా తయారైంది పరిస్థితి. మండలం ఏర్పడి ఇన్నేళ్లవుతున్నా, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం గమనార్హం.

కార్యాలయం ఎక్కడో వెతుక్కోవాల్సిందే!

ప్రస్తుతం ఇందల్వాయి ఎంపీడీవో కార్యాలయం పరిస్థితి ఒక వారాంతపు సంతను తలపిస్తోంది. వారానికో భవనంలో సేవలందిస్తుండటంతో, అసలు ఆఫీసు ఎక్కడుందో తెలియక వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మండల ప్రజల తలరాత మాత్రం మారడం లేదని స్థానికులు వాపోతున్నారు.

పజల అవస్థలు – అధికారుల ఇబ్బందులు

వృద్ధులు, వికలాంగుల గోస ఎంపీడీవో, ఎమ్మార్వో, పోలీస్ స్టేషన్లకు సరైన భవనాలు లేకపోవడంతో, పింఛన్లు మరియు ఇతర పనుల కోసం వచ్చే వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సిబ్బంది తిప్పలు మౌలిక సదుపాయాలు లేని అద్దె భవనాల్లో పని చేయడం అధికారులకు, ఉద్యోగులకు కూడా భారంగా మారింది.

కొత్త గ్రామ పంచాయతీలకు కూడా భవనాలు లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పడకేస్తున్నాయి.

ఎమ్మెల్యే చొరవ చూపాలి మండల ప్రజల డిమాండ్

స్థానిక రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఇందల్వాయి మండలానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎంపీడీవో, పోలీస్ శాఖలకు నూతన భవనాలు నిర్మించి, పాలనను గాడిలో పెట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

మరోవైపు, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ఈ సమస్యను వాడుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నప్పటికీ, సామాన్య ప్రజల కష్టాలు మాత్రం వాస్తవమని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి.




## ముగిసిన నియోజకవర్గ ఫుట్బాల్ టోర్నమెంట్



**రామారెడ్డి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ఫుట్బాల్ కు సంబంధించిన క్రీడను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ ఉమలత, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంఈఓ ఆనంద్ రావు, సర్పంచ్ లు బండి ప్రవీణ్, ఇసన్నపల్లి సర్పంచ్ డోకి లచ్చయ్య, కన్నాపూర్ సర్పంచ్ గొల్ల మహేష్, ఉప సర్పంచులు నవీన్, ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలో అండర్ 19 విభాగంలో రామారెడ్డి జట్టు విన్నర్ కాగా ఎల్లారెడ్డి జట్టు రన్నర్ గా నిలిచింది. మహిళా విభాగంలో అండర్ 16 విన్నర్ గా గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రావు ఫ్, నవీన్, ఆర్ ఐ రవికాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, చందు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి క్రీడా మైదానం నిర్మాణానికి ఎమ్మెల్యే మద్దతు



**గాంధారి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో దాదాపు 300 మంది యువత గొంతుకగా ఎన్నికైన ‘గాంధారి క్రీడా అభివృద్ధి కమిటీ’ ప్రతినిధులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును కలిశారు. ఈ సందర్భంగా గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేపడుతున్న క్రీడా మైదానం నిర్మాణ పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు.గ్రౌండ్ నిర్మాణానికి సంబంధించి మొదట్లో ఎదురైన ఇబ్బందులు, యువత ఐక్యంగా ఏకతాటిపైకి వచ్చి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించిన విధానం, వీడీసీ సహకారంతో కొనసాగిస్తున్న నిర్మాణ పనుల పురోగతిని కమిటీ సభ్యులు వివరించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, గ్రామ భవిష్యత్తుకు దోహదపడేలా యువత చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు.మున్సిపల్ ఎన్నికలు ముగిసిన అనంతరం తాను స్వయంగా వచ్చి మైదానం నిర్మాణ పనులను పరిశీలిస్తానని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు గాంధారి యువతకు భరోసా ఇచ్చారు.

## పేదరాలి అంత్యక్రియలకు సహాయం

**బాల్కొండ ఆర్ సిప్రజా జ్యోతి ఫిబ్రవరి 4**

నిజామాబాద్ జిల్లాభీంగల్ మండలంలో నందిగల్లికి చెందిన పేద కుటుంబానికి చెందిన మహిళ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న విశ్వకర్మ సంఘం ( 2 ) సభ్యులు కుటుంబానికి అండగా నిలిచారు. చనిపోయిన మృతురాలి భర్త సంఘం సభ్యుడు కావడం వారి కుటుంబం దీన స్థితి తెలుసుకున్న సంఘం సభ్యులు అంత్యక్రియల ఖర్చులు భరించేందుకు ముందుకు వచ్చారు. అంత్యక్రియల ఖర్చులు భరించడం తో పాటు అన్ని పనులు దగ్గరుండి అంత్యక్రియలు ముగిసే వరకు చూసుకున్నారు. వీరితో పాటు సర్వ సమాజ్ కమిటీ సభ్యులు కుటుంబానికి రూ 5 వేయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు భూమేశ్వర్, సభ్యులు గంగాధర్, హరికృష్ణ, పవన్, రవీందర్, నరేందర్, డిష్ చారీ తదితరులు ఉన్నారు.



# వేసవిలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు

## ఇందల్వాయి, సిరికొండ మండలాల్లో పంప్ హౌస్‌ల పరిశీలించిన ఎస్ ఈ రాజేందర్



**నిజామాబాద్ రూరల్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి**

వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ) రాజేందర్ అధికారులకు సూచించారు. ఇందల్వాయి, సిరికొండ మండలాల పరిధిలో ఉన్న పంప్ హౌస్‌లను ఆయన గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా పంప్ హౌస్‌లలో ఉన్న యంత్రాలు, విద్యుత్ సరఫరా, నీటి పంపింగ్ వ్యవస్థలను సవివరంగా తనిఖీ చేశారు. ఆపరేటర్లను సమస్యల



గురించి అడిగి తెలుసుకొని, తలెత్తే సాంకేతిక లోపాలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజిస్టర్లను పరిశీలించి అన్ని రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వేసవిలో నిరంతర నీటి సరఫరా కొనసాగేందుకు అన్ని పంప్ హౌస్‌లు సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ తనిఖీల్లో వాటర్ గ్రిడ్ ఏఈ శివ, ఇంట్రా ఏఈ హర్షత్, ఎవరెస్ట్ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ శివ, హై హెచ్‌పీ మండల ఇన్‌చార్జ్ నరసింహాచారి, ఎవరెస్టు పంప్ హౌస్ ల సూపర్వైజర్ ఎం. రాజేశ్వర్, హై హెచ్‌పీ సూపర్వైజర్ టి. హేమంత్, ఆపరేటర్లు రాజు, వినోద్, హౌస్‌కీపర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ కుమార్ కుటుంబానికి ఎన్ఆర్ఐ పాలసీ సభ్యుల ఆర్థిక భరోసా

**ఇందల్వాయి, ఫిబ్రవరి 04, ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మారంపల్లి నిఖిల్ కుమార్ కుటుంబానికి ఎన్ఆర్ఐ (టీ=×) పాలసీ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల నిఖిల్ కుమార్ కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తోటి సభ్యులు మరియు దాతలు సేకరించిన రూ. 94,116 నగదును బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

?ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ పాలసీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇటీవల దుబాయిలో మృతి చెందడం తో తోటి సోదరుడి కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో సభ్యులందరూ స్వచ్ఛందంగా స్పందించి ఈ విరాళాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ సాయం పట్ల నిఖిల్ కుమార్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కష్ట కాలంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

?ఈ కార్యక్రమంలో సర్పంచ్ మఠంల సుజాత, శేఖర్, మాజీ బీజేపీ మండల అధ్యక్షులు నాయిడి రాజన్న,గ్రామ పెద్దలు, ఎన్ఆర్ఐ పాలసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అమ్దాపూర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**బోధన్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**

బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై సిసిఎస్ టీం మెరుపు దాడి చేపట్టింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలి సూచనలతో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 7 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 5,250 నగదు, 8 సెల్‌ఫోన్లు, 4 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరించారు.



## సబ్ జూనియర్ వాలీబాల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోఉమ్మడి నిజామాబాదు లో నిర్వహించిన అండర్ 16 వాలీబాల్ విభాగంలో మన ఉమ్మడి నిజామాబాద్ జట్టు కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బడా భీంగల్) విద్యార్థిని వీ. అనన్య మరియు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈమే(నిజామాబాద్ )కమ్మర్‌పల్లి మండలం లో జరిగె రాష్ట్రస్థాయి ఇ నెల5 నుండి 8 వరకు జారిగె పోటీలలో పాల్గొంటుంధి అని పీడీ. భూపతి తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థిని ని గ్రామ సర్పంచ్ విష్ణు శంకర్ గౌడ్, వీడీసీ బిద్రి,సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ స్వామి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించడం జరిగింది.



## మద్యం మత్తులో లారీ నడిపిన డ్రైవర్‌కు జైలు శిక్ష, జరిమానా.

**బోధన్ ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో మద్యం మత్తులో లారీ నడిపిన లారీ డ్రైవర్‌కు కోర్టు కఠిన శిక్ష విధించింది. పత్రికా ప్రకటన ప్రకారం ఫిబ్రవరి 2, 2026 రాత్రి 9 గంటల సమయంలో జాన్కంపేట్ గ్రామంలో లారీ డ్రైవర్ ఎం.డి. రఫీక్ (రామారెడ్డి గ్రామం, మండలం) మద్యం సేవించి లారీని నడుపుతూ పట్టుబడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. నిందితుడిని ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శేష తల్ప సాయి ఎదుట హాజరు పరచగా, కోర్టు 10,000 రూపాయల జరిమానాతో పాటు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు అధికారులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారితీస్తుందని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## వీఆర్వోపైకి దాడి ఖండన

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కాపాడేందుకు వెళ్లిన గ్రామ పరిపాలన అధికారి (వీఆర్వో) షేక్ అబ్బాస్‌తో పాటు రెవెన్యూ సిబ్బందిపై జరిగిన దాడిని గ్రామ పరిపాలన అధికారుల సంఘం (జీపీఓ) నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. మాణిక్యం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై భౌతిక దాడులు చేయడం అమానుషమని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారన్న సమాచారం మేరకు వీఆర్వో షేక్ అబ్బాస్ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లగా, భూమిని స్వాధీనం చేసుకునే క్రమంలో కబ్జాదారులు విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫిబ్రవరి నెల చివరి వరకు కొనసాగనున్న చలి

తెలంగాణలో చలి తీవ్రత (శైత్యప్రవతీ) ఫిబ్రవరి నెల చివరి వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉదయం, రాత్రి వేళల్లో చలి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఫిబ్రవరి 7, 8 తేదీల వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.పగటి ఉష్ణోగ్రతలు 29 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉండగా, రాత్రి ఉష్ణోగ్రతలు 14 నుంచి 16 డిగ్రీల వరకు పడిపోయే అవకాశముంది. దీంతో ప్రజలు ఉదయం వేళల్లో స్వల్ప చలి, మబ్బుల వాతావరణాన్ని అనుభవిస్తున్నారు.

రాబోయే 10 రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వర్షపాతం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆకాశం సాధారణంగా నిర్మలంగా ఉండే అవకాశం ఉండటంతో వ్యవసాయ పనులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నారు.గత ఏడు సంవత్సరాలలో ఇది అత్యంత ఆహ్లాదకరమైన శీతాకాలాలలో ఒకటిగా నిలిచిందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. చలి తీవ్రత అధికంగా లేకపోయినా, చల్లని వాతావరణం ప్రజలకు సుఖమైన అనుభూతిని ఇస్తోందని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేవారికి ఇది అనుకూలంగా ఉందని తెలిపారు.

